మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 14-11-2025 | సంపుటి : 14 | సంచిక :158 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 14-11-2025 | Volume :14 | Issue:158 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ట్వీట్‌లో వివాదానికి

# ఎండ్ కార్డ్!



**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ లంగర్ ?హౌస్? లో మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన కామెంట్స్ చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన కింగ్ నాగార్జున పరువు నష్టం దావా కేసు ఫైల్ చేశారు. సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు నేడు (గురువారం) విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ.

# సమ్మిట్...

## సీఎం ఎం చెప్పారంటే...




**ఢిల్లీ, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు ప్రపంచ పెట్టుబడిదారులకు హైదరాబాద్‌ను ఉత్తమ గమ్యస్థానంగా మార్చుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన ప్రదర్శించారు. గత 23 నెలల కాలంలో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్రస్థానంలో ఉన్న హైదరాబాద్.. ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తోపాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడుల్ని, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ్య ద్వారమని సీఎం కొనియాడారు.జీసీసీలకు గమ్యస్థానంగా ఉన్న భాగ్యనగరంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితోపాటు మెరుగైన వసతులు, అత్యునత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యతమని ఆయన వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరిగానే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వారికి వివరించారు. చైనా+1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి వివరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్‌పై టెక్ దిగ్గజాలు ప్రశంసలు కురిపించారు.

## 1 రూపాయికే ఫ్లైట్ టికెట్..

### నవంబర్ 30 వరకే





**ఇంటర్నెట్ డెస్క్:** దేశీయ దిగ్గజ ఎయిర్‌లైన్స్ సంస్థ ఇండిగో బంపరాఫర్ ప్రకటించింది. పసి పిల్లలు ఉన్న తల్లిదండ్రుల ప్రయాణం తక్కువ ధరకే చేసే అవకాశమిచ్చింది. దాదాపు రూ. 1750 మేర ఆదా చేసుకోవచ్చని ప్రకటిం చింది. అంతేకాదు, పసి పిల్లల కోసం కేవలం ఒక రూపాయికే విమాన ప్రయా ణం (ఇన్ఫాంట్ ఫ్లై ఎట్ రూ.1) పేరుతో స్పెషల్ సేల్ తీసుకొచ్చింది. ఏడాది లోపు వయసున్న పిల్లలకు ఒక్క రూపాయికే విమాన ప్రయాణం కల్పిస్తు న్నట్లు ఇండిగో తెలిపింది. అయితే నేరుగా ఇండిగో అధికారిక వెబ్‌సైట్ నుంచి టికెట్లు బుక్ చేసుకుంటేనే ఆ ఆఫర్ వర్తిస్తుందని

2 లో

## టీచర్లకు ప్రభుత్వం షాక్..

**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** టీచర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇకపై సర్వీస్ టీచర్లు సైతం టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీ చేయనుంది. దీంతో ఇకపై టీచర్లు సర్వీస్‌లో ఉండాలన్నా.. ప్రమోషన్లు పొందాలన్నా టెట్ క్వాలిఫై తప్పనిసరి అని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ నిబంధనలను తెలంగాణ విద్యా శాఖ సవరణ చేసింది. 2009 తర్వాత నియమితులైన 30 వేల మంది టీచర్లకు ఈ నిబంధన వర్తించనుంది. రానున్న రెండేళ్లలో సర్వీసులో ఉన్న టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సిందేనన్నది సుస్పష్టం.మరోవైపు.. టెట్ నోటిఫికేషన్‌ను గురువారం తెలంగాణ విద్యా శాఖ విడుదల చేసింది. నవంబర్ 15వ తేదీ నుంచి ఈ దరఖాస్తులను అభ్యర్థుల నుండి స్వీకరిస్తారు. నవంబర్ 29వ తేదీతో ఈ దరఖా స్తులు స్వీకరణ ముగి య నుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. కాగా.. ఈ ఏడాదికి సంబం ధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో ప్రభుత్వం విడుదల చేసింది.ఇప్పటికే ఈ పరీక్షల ఫలితాలు.. జులై 22న వెల్లడ య్యాయి. తాజాగా గురువా రం రెండో విడత టెట్ నోటిఫికేషన్ విడు దల చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠ శాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యుల ంతా ఈ టెట్‌లో అర్హత సాధిం చాలం టూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన విష యం విదితమే. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసా గాలంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వ హిస్తున్న టీచర్లంతా ఈ పరీక్ష పాస్ కావాల్సి ఉంది.





## నేడు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు.



2 లో

# టెట్ నోటిఫికేషన్ విడుదల




**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది.కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది.

## పేద విద్యార్థులకు బాసటగా కిషన్ రెడ్డి..



**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** పేద విద్యార్థులకు అండగా నిలబడాలి.. ఆర్థిక ఇబ్బందులు వారి చదువులకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో.. కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకు న్నారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న 10వ తరగతి విద్యార్థు లందరి తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజుల ను తన ఎంపీ జీతం నుంచి భరిస్తు న్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ హరికచందన దాసరి, జిల్లా విద్యా అధికారికి లేఖ రాశారు. బ్యాంక్ ఖాతా వివరాలు, పాఠశాల వారీగా 10వ తరగతి విద్యార్థుల వివరాలు, మొత్తం జమ చేయవలసిన మొత్తం పంపాలని అందులో కోరారు."ఏ విద్యా ర్థి భవి ష్యత్తు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆగిపో కూడదు. అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నాను. రాబోయే పరీక్ష ల్లో విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తు న్నా ను" అని కిషన్ రెడ్డి సోషల్ మీడియా వేదిక లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం సికిం ద్రా బాద్ నియోజక వర్గంలోని పేద విద్యా ర్థుల కుటుంబాలకు కొంత ఊరట కలిగి ంచేలా ఉందని స్థానికులు ప్రశంసి స్తున్నారు.

## ఆర్టీసీని లాభాల దిశగా నడిపేందుకు చర్యలు చేపడుతాం

**హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్) :** నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన

2 లో

# నేడు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు.

నేడు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు.కౌంటింగ్ ఏజెంట్లతో కేటీఆర్, హరీష్‌రావు సమావేశం.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు రేపు జరగనుండగా, రాజకీయ పార్టీలలో చురుగతం పెరిగింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో సిద్ధతలు ముమ్మరమయ్యాయి.కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలు, ప్రతి రౌండ్‌లో పాటించాల్సిన విధానాలపై కౌంటింగ్ ఏజెంట్లతో కేటీఆర్, హరీష్‌రావు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కౌంటింగ్ హాళ్లలో వ్యవహరించే విధానం, పరిశీలన, రౌండ్‌వైజ్ డేటా నమోదు, అభ్యంతరాలు ఉన్నపుడు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారు.రేపటి లెక్కింపు సందర్భంగా పార్టీ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని నేతలు సూచించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు రేపే వెలువడనుండటంతో అన్ని పార్టీల దృష్టి కౌంటింగ్ కేంద్రాలపై నిలిచింది.

## 1 రూపాయికే ఫ్లైట్ టికెట్.. నవంబర్ 30 వరకే

పేర్కొంది. 1 రూపాయితో టికెట్ కొనుగోలు చేసిన తల్లిదండ్రులు చెక్-ఇన్ పాయింట్ దగ్గర పిల్లల వయసు ధ్రువీకరణ కోసం వాలిడ్ డాక్యుమెంట్లు అయిన, బర్త్ సర్టిఫికెట్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్, హాస్పిటల్ డిశ్చార్జ్ కార్డ్, పాస్‌పోర్ట్ వంటివి చూపించాల్సి ఉంటుంది. ఒక రూపాయికే టికెట్ ఆఫర్ నవంబర్ 30, 2025 వరకు ఉంటుందని ఇండిగో ఎయిర్ లైన్స్ వెల్లడించింది. ఈ టికెట్ మీద దేశీయ విమానాల్లో ఎక్కడికైనా ప్రయాణించవచ్చని పేర్కొంది. ఈ ఆఫర్ కు సంబంధించిన పూర్తి వివరాలకోసం అధికారిక వెబ్‌సైట్లో డీల్స్ అండ్ ఆఫర్స్ విభాగంలో వెల్లడించింది. పసిపిల్లలతో జర్నీ చేసేవారికి తమ వంతు మద్దతుగా ఈ ఆఫర్ ఇస్తున్నట్టు తెలిపింది.

## ఆర్టీసీని లాభాల దిశగా నడిపేందుకు చర్యలు చేపడుతాం



సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు.

## మల్లయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తిరుమలగిరి, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గొలుసుల మల్లయ్య మాతృమూర్తి మైసమ్మ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం బీఆర్ఎస్ నాయకులు పల్లెర్ల సురేష్ గారి కుమారుడు చరణ్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారినిడా.గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు పరామర్శించారు.

## జగన్ బ్యాచ్ చేసే విషప్రచారాన్ని ఉపేక్షించం..



రాష్ట్ర హోంమంత్రి అనిత విశాఖ పెట్టుబడుల సదస్సు కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. భాగస్వామ్య సదస్సుపై జగన్ బ్యాచ్ చేసే విషప్రచారాన్ని ఉపేక్షించమని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ సదస్సు నేపథ్యంలో సుమారు 3,500 మంది పోలీసులతో పటిష్ట భద్రత చేపట్టినట్లు తెలిపారు. సదస్సుకు వచ్చేవారు తిరిగి వారి గమ్యస్థానానికి చేరుకునే వరకు రక్షణ బాధ్యత తమదేనని, భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడే పరిస్థితి లేదని ఆమె అన్నారు.

# తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి

## ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి




**తిరుమలగిరి, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలో పి.ఎస్.యు కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతభవనం లేక వసతులు లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల ప్రారంభమై రెండవ విద్యా సంవత్సరం ముగిసిపోతున్న నేటి వరకు భవన నిర్మాణానికి సంబంధించి చర్యలకు పూనుకోకపోవడమేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాత్కాలిక భవనంలో కనీస వసతులు కూడ లేవన్నారు.సరిపడా తరగతి గదులు, మూత్రశాలలు, ప్రయోగశాలలు లేక విద్యనభ్యసించడానికి విద్యార్థులు పట్టణ ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి. ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలి. కళాశాలకు అనుబంధంగా విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత హాస్టళ్ళు నిర్మించాలి.మూసి వేసిన బాలుర ఎస్సీ హాస్టల్ ను తిరిగి కొనసాగించాలి. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు పాలిటెక్నిక్ కళాశాలను అప్గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కళాశాలగా మార్చాలి.ప్రతి మండల కేంద్రానికి ఒక జూనియర్ కళాశాల నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి. కళాశాలలోనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్ళు, కేజీబీవీలు, గురుకులాల్లో పెండింగ్ లో ఉన్న మెస్ ఛార్జీలు, కళాశాల విద్యార్థులకు ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలి . పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీల వరకు ఖాళీగా ఉన్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో హరీష్, నవీన్, అజయ్, మదన్, మానస, వైష్ణవి, సంతోష్, ఆకాష్ పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి తుంగతుర్తి డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలి



**తిరుమలగిరి నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం ప్రగతి కోసం అంటూ ఆవిర్భవించిన ప్రజానాట్యమండలి తుంగతుర్తి డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని అంబేద్కర్ నగర్ కాలనీలో కరపత్రాన్ని ఆవిష్కరించిన ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగుల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈనెల 18న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం పెన్షన్ దారుల భవనంలో డివిజన్ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం లో తెలంగాణ సాయుధ పోరాటంలో అవిశ్రాంతంగా పోరాడింది. ప్రజానాట్యమండలి ప్రజా చైతన్యం కోసం ప్రజల అభ్యుదయం కోసం మన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే కాదు, సమాజంలో పేరుకుపోయిన అనేక సామాజిక రుగ్మతలపై తన ఆటపాటల ద్వారా కళారూపాల ద్వారా శక్తివంచన లేకుండా పోరాటాలు చేసింది అందులో భాగంగానే, సాక్షరతా ఉద్యమం,సారా నిషేధ ఉద్యమం, మహిళల సాధికారత ఉద్యమం, మూఢనమ్మకాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఉద్యమాలలో ప్రజానాట్య మండలి కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో కూడా కళాకారుల పాత్రను గుర్తించకుండా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కళారంగాన్ని. కళాకారులను చిన్నచూపు చూస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. కవులు కళాకారులు సాహితీవేత్తలు ఇప్పడికైనా మరింత చైతన్యంతో పోరాడాల్సిన అవసరముందన్నారు. కళాకారులను ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రతి జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక కళా కేంద్రాలకు నిధులు కేటాయించి వెంటనే నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిఎంపిఎస్ నాయకులు కడెం లింగయ్య ,పానుగంటి శ్రీను, కందుకూరికొండయ్య , కందుకూరి రవి,బన్నీ ,విజయ్ ,లక్ష్మమ్మ ,ఎల్లమ్మ ,చత్రపతి ,లోకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తేనే 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత లభిస్తుంది-తన్నీరు రామ్ ప్రభు




**తిరుమలగిరి,నవంబర్ 13. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చర్చి చట్టబద్ధత కల్పించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాన్ని. బీసీ జెఏసి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి తో రాష్ట్రంలో ఉన్న ప్రజా సంఘాలతో, వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం తో చర్చలు జరపి ఒత్తిడి తీసుకు రావాలన్నారు

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో విద్యా, ఉద్యోగ రాజకీయ 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ప్రవేశపెడితే, ఆ బిల్లులను భారతీయ జనతా పార్టీ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు పలకడం జరిగిందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, బిజెపి పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్ర ప్రభుత్వంలో అలజడి మొదలు కావడం జరుగుతుందని అన్నారు

ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రాజకీయ పార్టీ నాయకులు కొత్తగట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్ కుమార్, చేను శ్రీనివాస్, మెల్కాపురి శ్రీకాంత్ గౌడ్, గిలకత్తుల రాము గౌడ్, అలకుంట్ల బాలకృష్ణ,వంగరి బ్రహ్మం, చింతకింది సోమనారాయణ,పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, దుస్సా రామ్మూర్తి, కాశీం, చాంద్ పాషా, గంటా సందీప్,పులిమాటి వెంకన్న, ముద్దంగుల యాదగిరి, బురుగుల ప్రభాకర్, సోమరాజు, బోనగిరి%జ% ముత్తయ్య, సుంకరి కిరణ్, అనగందుల మల్లేష్, వంగరి కిషన్, శ్యామల రమేష్, శీలం ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ న్యూస్ ఎఫెక్ట్ తో కదిలిన జిల్లా యంత్రాంగం




**తిరుమలగిరి, నవంబర్ 13 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అనంతారంలో బయట పడ్డా విగ్రహాలు అనే వార్త నమస్తే హైదరాబాద్ దినపత్రికలో ప్రచురితమైన సందర్భంగా కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం ఇట్టి విగ్రహాలను పరిశీలన చేసి వాటినీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం అధికారుల ఆదేశాలతో అభివృదికి తోడ్పడి, విగ్రహాల పరిరక్షణ కోసం మేము కృషి చేస్తాం అని అధికారులు తెలిపారు జిల్లా పురావస్తు శాఖ ఏ.డి, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగంఈ మేరకు జిల్లా దేవాదాయ శాఖ ఈ.ఓ శ్రీనివాస్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,శరత్ చంద్ర మరియు పురావస్తు శాఖ సిబ్బంది గట్టు వీరయ్య, సోమారపు యాకయ్య మరియు తదితరులు పాల్గొని పరిశీలన చేశారు ఈ పరిశీలన చేసిన నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి వెళ్తాం అని చెప్పారు.

## భార్గవి గార్డెన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నర్ర సోమశేఖర్ కోమలత వారి కూతురు భార్గవి ప్రవీణ్ వివాహం గురువారం భార్గవి గార్డెన్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వాహానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించారు. వారితోపాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, అధికారి ప్రతినిధి సుడిగేలా అనుమంతు, బొందుగుల సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. గుమ్మడి రాజుల రాములు



**నమస్తే హైదరాబాద్ ధర్మసాగర్ నవంబర్ 13** గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వల్లెపు రమేష్ అధ్యక్షతన పక్క గృహాలు మంజూరు చేయాలని తాసిల్దార్ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు పాల్గొని మాట్లాడారు. మండలంలోని ముప్పారం గ్రామంలో సర్వే నెంబర్ 585 లో గల 5 ఎకరాలు 20 గుంటల భూమిలో గత మూడు సంవత్సరాలుగా నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన 250 మంది నివాసముంటున్నారని అన్నారు. ఈ నిరుపేదలైన వారికి ఇండ్ల పట్టాలిచ్చి,పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపక్షంగా నిలబడలని, లేదంటే ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం మెమోరండాన్ని తాసిల్దార్ సదానందం గారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి, అక్కడున్న భూమిని సర్వే చేయించి నివేదికను పై ఉన్నతాధికారులకు చేరవేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ కమిటీ సభ్యులు లావణ్య, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆసరాగా నిలిచిన ఇమ్మనియల్ రాజు



**నమస్తే హైదరాబాద్ ధర్మసాగర్ నవంబర్ 13** ధర్మపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త కర్రెల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తన కుటుంబాన్ని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఇందిరా కుమారుడు ఇమ్మానియేల్ రాజ్ ప్రగాఢ సానుభూతి పలికి ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం వేయించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల్ కోఆర్డినేటర్ కొత్తపల్లి బిక్షపతి కనకం ప్రవీణ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బైరపాక ఎం దివాకర్ మండల కార్యదర్శి గొట్టం శ్రీను మాజీ సర్పంచ్ గొట్టం రవి, బైరపాక సుమన్ బరిగెల దయాకర్ బరిగల రాజు బరిగెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ కు వినతి పత్రం అందజేత**





**జనగాం (నమస్తే హైదరాబాద్ )**లైసెన్సుడ్ సర్వేయర్లకు గౌరవ వేతనం తోపాటు విధివిధానాలతో కూడిన గైడ్ లెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ జనగామ జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా ఇన్స్పెక్టర్ (సర్వే శాఖ) మన్యంకొండ తదితరులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐదు నెలల పాటు శిక్షణ కల్పించిందని, అనంతరం ఉత్తీర్ణత సాధించామని లైసెన్సులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా నేడు విధుల్లోకి రావాలని కోరగా, 133 మంది విధులు నిర్వహించడానికి నిరాకరించారన్నారు.. భూభారతి చట్టం అమల్లో భాగంగా లైసెన్సు సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ వివాదాల సమస్యల పరిష్కారానికి తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగ్గ ఫలితం కావాలని, నెలవారీ గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉపాధి కల్పించి గౌరవ వేతనం ఇప్పించి ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా జీవోను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసి, వినతి పత్రం జిల్లా కలెక్టర్ కి అందజేశారు..

## పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన మండల ఎంఈవో. జి కళావతి





**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండల ఎంఈవో జి. కళావతి తెలుగులో పిహెచ్. డి. పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో బాలికల జీవన చిత్రణ అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా. ఏలె విజయలక్ష్మి పర్యవేక్షణలో పరిశోధన చేసారు. పితృస్వామ్య సమాజంలో బాలికల జీవనంలో ఉన్న అనేక ఒడిదొడుకులను ఈ పరిశోధన చర్చించింది. ఆటలు, పనులు, చదువు, హక్కులు, అవకాశాలు తదితర విషయాల్లో బాలికలు ఎదుర్కొనే వివక్షను, వాస్తవంగా సమాజంలో జరుగుతున్న బాలికల భ్రూణ హత్యలు, శిశు హత్యలు, బాల్య వివాహాలు, వేదింపులు, నియంత్రణ, అత్యాచారాలు,, అక్రమ రవాణా, ఇంటిలో బాలికల శ్రమ, బాలకార్మికులుగా బాలికలు ఎదుర్కొనే సమస్యలు, కౌమారదశలో సంక్లిష్టతలు మొదలగు అంశాలను కవులు, రచయితలు తమ రచనల్లో ఎంతవరకు, ఎలా ప్రతిఫలించారనే విషయాన్ని వెలికి తీయుట, బాలికల జీవనానికి సంబంధించిన అంశాలు ఇంకా సాహిత్యంలోకి రావలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పడం లక్ష్యంగా పరిశోధన జరిగిందని, వీటితో పాటు బాలికల పట్ల తల్లిదండ్రుల ప్రేమ, గారాబము, కుటుంబము, సమాజము బాలికలను పరిగణించే తీరు మొదలగు అంశాలను కూడా చేర్చడం జరిగిందని, బాల సాహిత్యము, ఆధునిక తెలుగు కవిత్వము, కథ, నవలా ప్రక్రియలలో ఈ అంశాలను లోతుగా విశ్లేషించానని పరిశోధకురాలు కళావతి తెలిపారు. బాలికా సాధికారతను సమాజం కోరుకుంటున్న స్థితిలో ఈ పరిశోధన బాలికల అంశాలను, వారిపై ఉన్న వివక్షను అందరి దృష్టికి తెచ్చి, వాటికి పరిష్కార మార్గాలు సమాజంలో చర్చించడానికి, బాలికల స్వేచ్ఛను కాపాడటానికి అవసరమైన మార్పుల వైపు అడుగేసేలా ఆలోచించడానికి ఈ పరిశోధన ఉపయోగపడాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు. జి. కళావతి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధికార పత్రిక అధ్యాపక జ్వాలకు సహాయ సంపాదకురాలిగా, విరసం రచయితగా ఉన్నారు. తన పరిశోధనకు ఎందరో సహకరించారని, వారందరికీ, ప్రత్యేకించి ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు విభాగానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె అన్నారు.

## ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుంది ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పుల మండల భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంది**
**80 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**(నమస్తే హైదరాబాద్ ):**పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని 80 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు.

దేవరుప్పుల మండలం చిన్నమాడూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం 27 మంది భూ నిర్వాసితులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెక్కుల పంపిణీ అందజేశారు దేవరుప్పుల మండలం చిన్నమాడూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములకు సంబంధించిన పరిహారం మొత్తాన్ని భూ నిర్వాసితులకు అందజేశారు. మొత్తం 27 మంది భూ యజమానులకు రూ.80 లక్షల రూపాయల చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. చిన్నమాడూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే, దేవరుప్పుల మండలం మొత్తం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వం భూములు ఇచ్చిన రైతులకు న్యాయమైన పరిహారం అందించడంలో ఎప్పుడూ ముందుంటుంది. ప్రజల హక్కులను కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ రెండింటినీ సమన్వయపరచడమే మా విధానం అని అన్నారు.

ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో పారదర్శక పాలన కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయిస్తోంది. చిన్నమాడూరు సబ్‌స్టేషన్ ప్రారంభం కాగానే పరిసర గ్రామాల్లో విద్యుత్ ఒత్తిడి సమస్యలు, వోల్టేజ్ సమస్యలు, సరఫరా అంతరాయాలు తగ్గిపోతాయి అని వివరించారు, ఈ సందర్భంగా రైతులు, లబ్ధిదారులు మాట్లాడుతూమా భూములకు సరైన పరిహారం అందించి, ఆలస్యం లేకుండా ప్రభుత్వం సహకరించడం మాకు ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే గారి సహకారం లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, తహసీల్దార్ అండాలు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు , ఇంజినీరింగ్ శాఖ అధికారులు, ట్రాన్స్‌కో ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా చండీ హెూమం



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మిగనూరు, నవంబరు 13 పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో గత 13 రోజుల నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న 87వ విశ్వశాంతి మహాయాగ మహెూత్సవంలో భాగంగా గురువారం ఛండీ హెూమాలు ఘనంగా నిర్వహించారు. ఈ హెూమాల్లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దంపతులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా సామూహిక హెూమాల్లో పాల్గొన్నారు. హెూమాల అనంతరం సీతారామచంద్రస్వామి సహస్ర కలశాభిషేకాలు నిర్వహించారు.


## ఇన్నర్ సిటీ బస్తీ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ విజయపురి కాలనీలో సాయి వికాస్ హైస్కూల్ స్పోర్ట్స్ మీట్–2025 అట్టహాసంగా స్కూల్ కరాస్పాండెంట్ జంగీర్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. సాయి వికాస్ హైస్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ స్పోర్ట్స్ మీట్లో చెస్,కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు. కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ,వెంకటేష్,అలుగుల అనిల్,సల్లాప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగళ్ల సతీష్ రెడ్డి



**ఉప్పల్, నవంబర్ 13 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం వ్యాపారవేత్త మిట్టపల్లి విజయ్ గౌడ్, పద్మ పుత్రిక యామిని వివాహం తరుణ్ గౌడ్ తో స్థానిక మారుతి కన్వెన్షన్ హాల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి, కుటుంబ సభ్యులు జలంధర్ గౌడ్, చందు గౌడ్, బాలరాజ్ గౌడ్,శ్రీనివాస్,శంకర్, శ్రీనివాస్ , రాజు,తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మిట్టపల్లి విజయ్ గౌడ్ పద్మ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిహార్ పీఠం ఏ కూటమిది? ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధం!

హోరాహోరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో విజేతలెవ్వరో శుక్రవారం తేలనుంది. ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ కూటముల్లో ఓటర్లు ఎవరికి అధికారం కట్టబెట్టారో ఈ ఫలితాలతో వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని ఈసీ తెలిపింది. ఇందుకోసం 38 జిల్లాల్లో 46 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రతి ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద రెండంచెల భద్రత వ్యవస్థ ఉంటుందని పేర్కొంది. కౌంటింగ్ కేంద్రం లోపల కేంద్ర సాయుధ బలగాల పహారా ఉంటుందని వివరించింది. బయట బిహార్ పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తారని తెలిపింది.

తొలుత పోస్టల్ బ్యాలెట్‌లోని ఓట్ల లెక్కింపు

సెంట్రల్ అబ్జర్వర్స్‌తో పాటు అభ్యర్థులకు చెందిన ఏజెంట్ల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఈసీ తెలిపింది. జిల్లా ఎన్నికల అధికారితో పాటు రిటర్నింగ్ అధికారులు క్రమం తప్పకుండా స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించాలని ఈసీ ఆదేశించింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించేందుకు స్ట్రాంగ్ రూమ్‌లలోనే కంట్రోల్ రూంలను ఈసీ ఏర్పాటు చేసింది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌లోని ఓట్లను లెక్కించనున్నారు.

రికార్డు స్థాయి పోలింగ్ ఎవరికి లాభం చేకూర్చనుంది?

బిహార్‌లో మొత్తం 243 స్థానాలుండగా ఈ నెల 6, 11న రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఈ సారి రికార్డు స్థాయిలో 67.13 పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత ఇదే అత్యధిక పోలింగ్ అని ఈసీ తెలిపింది. మహిళా ఓటర్లలో 71.78 శాతం, పురుషుల్లో 62.98 శాతం మంది ఓటు వేశారని వెల్లడించింది. రికార్డు స్థాయి పోలింగ్ జరగడంతో ప్రజల తీర్పు తమకే అనుకూలమంటూ అధికార ఎన్డీయే, విపక్ష మహాగఠ్ బంధన్ రెండూ భావిస్తున్నాయి. విజయం సాధించబోతున్నామంటూ తమకు అనుకూలమైన భాష్యాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనను అందించినందువల్లే ప్రజలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి మద్దతు తెలిపారని ఎన్డీయే కూటమి నేతలు చెబుతున్నారు. ఓటర్లు మార్పు కోరుకున్నారు అనటానికి భారీ పోలింగే నిదర్శనమని ఆర్జేడీ నేతలు అంటున్నారు.




అయితే ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి.

అదే ఒరవడి కొనసాగుతుందా?

బిహార్‌లో పోలింగ్ 5 పర్సంటేజ్ పాయింట్ల కంటే ఎక్కువ పెరిగిన మూడుసార్లు అధికార మార్పిడి జరిగింది. 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం ఓటింగ్ శాతం 9.84 పర్సంటేజ్ పాయింట్లు పెరిగింది. దీంతో ఈసారి కూడా అదే ఒరవడి కొనసాగుతుందా అనే ఆసక్తి నెలకొంది.

501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసిన బీజేపీ మరోవైపు చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టడంతో బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఈ క్రమంలోనే ఫలితాల రోజు భారీ ఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వేడుకల కోసం రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసింది కాషాయ పార్టీ.

## మల్లాపూర్ సర్వేనెంబర్ 110 లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మేడ్చల్ జిల్లా

### కలెక్టర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 13( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ సర్వే నెం 110 లోని 300 గజాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడి ప్రజా ఉపయోగాల కోసం వినియోగించాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మరి చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు.1996 లో అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నవోదయ మహిళ మండలికి కేటాయించిన స్థలంలో అప్పటి కాప్రా మున్సిపాలిటీ వారు శాశ్వత భవనం నిర్మించడం జరిగిందని,సదరు స్థలంలో భవన నిర్మాణం చేసిన తరువాత మిగిలిన ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. ఆ స్థలాన్ని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఆ స్థలాన్ని కబ్జాలను నుండి కాపాడి ప్రజలకు ఉపయోగ పడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కి వివరించి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ , పి జి సుదర్శన్, రాజేష్, గున్న, రఘు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు పగడ్బందీ ఏర్పాట్లు..




ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తేలే సమయం ఆసన్నమైంది. మరికొన్ని గంటల్లో బాక్స్‌లు ఓపెన్ కాబోతున్నాయి. కౌంటింగ్ కోసం ఈసీ పగడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇంతకీ.. ఎన్ని రౌండ్లలో కౌంటింగ్ ఉండబోతోంది? ఫైనల్ రిజల్ట్ రావడానికి ఎంత టైమ్ పట్టొచ్చు? భద్రతా ఏర్పాట్ల సంగతేంటి? తెలుసుకుందాం.హైదరాబాద్ మహానగరం పరిధిలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. 42 టేబుల్స్‌పై 10 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుంది. షేక్‌పేటతో మొదలై ఎర్రగడ్డతో కౌంటింగ్ ముగుస్తుంది. 186 మంది సిబ్బంది కౌంటింగ్‌లో పాల్గొంటారు. వీరికి అదనంగా ఈసీ అబ్జర్వేషన్ టీమ్ పర్యవేక్షణ ఉంటుందని రిటర్నింగ్ ఆఫీసర్ కర్ణన్ తెలిపారు. నవంబర్ 14వ తేదీన ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్ లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో నోటా తో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ఈసీఐ నుండి ప్రత్యేక అనుమతి తీసుకుని ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గరిష్టంగా 10 రౌండ్ లు చేస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు, ఈసీఐ బృందం పరిశీలిస్తారని కణ్ణన్ చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారని అన్నారు. %బాజుణ% స్క్రీన్ ద్వారా, %జుజ% యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. 250మంది పోలీసులు భద్రతా విధుల్లో ఉంటారు. కౌంటింగ్ కేంద్రం దగ్గరకు గుంపులుగా రావొద్దనీ.. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదనీ పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఇక జూబ్లీహిల్స్‌లో లక్షా 94వేల 631 ఓట్లు పోలయ్యాయి. అత్యధికంగా బోరబండ డివిజన్‌లో 55.92 శాతం.. అత్యల్పంగా సోమాజిగూడలో 41.99 శాతం ఓట్లు పోలయ్యాయి. 34 కేంద్రాల్లో 60శాతానికిపైగా నమోదైంది. 192 కేంద్రాల్లో 50శాతం మందికిపైగా ఓటేశారు. డివిజన్ల వారీగా చూసుకుంటే బోరబండలో 29వేల 760 మంది.. రహ్మత్ నగర్‌లో 40 వేల 610 మంది.. ఎర్రగడ్డలో 29వేల 112 మంది.. వెంగళ్‌రావు నగర్‌లో 25 వేల 195 మంది.. షేక్ పేట్‌లో 31 వేల 182 మంది.. యూసఫ్‌గూడలో 24వేల 219మంది.. సోమాజీగూడలో 14 వేల 553 మంది ఓటేశారుఅత్యల్పంగా పోలింగ్ నమోదైన కేంద్రాలు షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్ డివిజన్లలో ఎక్కువగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెప్తున్నాయి. 50శాతానికి పైగా పోలింగ్ నమోదైన 226 పోలింగ్ కేంద్రాలే ఫలితాన్ని ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వారి కోసం నిధులు విడుదల చేసిన కూటమి సర్కార్..



**నమస్తే హైదరాబాద్ :**అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. వైసీపీ విధ్వంస పాలనలో కుంటుపడిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టిస్తోంది. ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడుడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి సర్కార్ కృషి చేస్తోంది. రాష్ట్రానికి వరసగా పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా సూపర్స్ సిక్స్ లోని ప్రతి హామీని అమలు చేసి ఔరా అనిపించింది. సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.


## కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన చైర్మన్ చిట్టిబాబు..



**నమస్తే హైదరాబాద్ :** డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేదీన అనుమోలు కన్వెన్షన్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అందులో భాగంగా కంటి పరీక్షలు చేయించుకొని ఎవరికైతే కళ్ళజోళ్ళు అవసరమో వారికి ఉచితంగా గురువారం నాడు విటిపిఎస్ వారి ఆధ్వర్యంలో కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం లో అనేక రకాల రోగాలకు పరీక్షించి మందులు పంపిణీ చేశారు.అదే విధంగా కంటి సమస్యలతో బాధపడేవారికి కూడా పరీక్షలు నిర్వహించి ఈరోజు ఎనభై తొమ్మిది మందికి విటిపిఎస్ యాజమాన్యం వారు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఇబ్రహీంపట్నం మండలం బూడిద బాధిత గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సరైన వైద్యం అందించాలని విటిపిఎస్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరం లో పాల్గొని పరీక్షలు చేయించుకొని రోగాల బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,విటిపిఎస్ సీఈ శివ రామాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ శ్రీదేవి,విటిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏపీ సర్కార్‌తో రీన్యూ పవర్ కీలక ఒప్పందం

**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం, నవంబర్ 13: భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఎంఓయూలు కుదుర్చుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. మంత్రి లోకేష్ ప్రకటించినట్లు ఇంధన రంగంలో రీన్యూ పవర్ సంస్థ భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విశాఖలో ఏపీ ప్రభుత్వంతో రీన్యూ పవర్ ఈరోజు (గురువారం) ఒప్పందం చేసుకుంది. రూ. 82 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సమక్షంలో రీన్యూ పవర్ సంస్థ ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ. 60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రీన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా గతంలోనే రూ. 22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రీన్యూ పవర్ ముందుకు వచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రీన్యూ పవర్ సంస్థ పెట్టుబడులు పెడుతోంది. ఒప్పందంలో భాగంగా 6 జీడబ్ల్యూ పీవీ ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 జీడబ్ల్యూ పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 కేటీపీఏ గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 జీడబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులను రీన్యూ పవర్ ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధికి అవకాశం లభించనుంది. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్




పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రీన్యూ పవర్ అంగీకారం తెలిపింది. గత ప్రభుత్వంలో రాష్ట్రం వీడి వెళ్లిన కంపెనీలు తిరిగి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేష్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. లోకేష్ ట్వీట్ చేసిన ప్రకటనపై విశాఖలో ఈరోజు సీఐఐ సమ్మిట్‌కు ముందు రీన్యూ పవర్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి ఒప్పందం కుదిరింది.

# లోకేశ్ ఆసక్తికర ట్వీట్.. యువతలో తీవ్ర చర్చ



**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం, నవంబర్ 13: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరి ఏడాదిన్నర అయింది. ఈ సమయంలో రాష్ట్రానికి పెట్టుబడులు పోటెత్తాయి. విశాఖపట్నం వేదికగా సీఐఐ సారథ్యంలో భాగస్వామ్య సదస్సు గురువారం ప్రారంభంకానుంది. అలాంటి వేళ.. ఒక రోజు ముందుగా అంటే.. గురువారం రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్.. తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో అందరిలో టెన్షన్ నెలకొంది. నారా లోకేశ్.. తన ఎక్స్ ఖాతా వేదికగా..రేపు ఉదయం అంటే.. శుక్రవారం ఉదయం 9 గంటలకు పెద్ద ఆవిష్కరణ జరగనుందన్నారు. అదేమిటో ఎవరైనా ఊహించగలారా ? అంటూ ప్రశ్నించారు. బోర్డు రూమ్‌లో చర్చలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనికి ఆంధ్రప్రదేశ్, చూజ్ స్పీడ్, చూజ్ ఏపీలకు హ్యాష్ ట్యాగ్ చేశారు. భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందే ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు, సీఈఓలు, ఆయా దేశాల ఉన్నతాధికారులు విశాఖకు చేరుకున్నారు. వారంతా సీఎం చంద్రబాబుతో వరుసగా సమావేశమవుతున్నారు. ఈ సందర్భంగా అనేక ఒప్పందాలు జరగనున్నాయి. అయితే ఈ సందర్భంగా విదేశాలకు చెందిన ప్రముఖ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చి ఉంటుందని లోకేశ్ ట్విట్ చేసిన తర్వాత ఒక చర్చ ఊపందుకుంది. సదరు సంస్థ రాష్ట్రంలో అతి భారీగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని అందుకే లోకేశ్ ఈ ప్రకటన చేసి ఉంటారనే ఒక ప్రచారం సైతం సాగుతోంది.

# విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సు.. హాజరుకానున్న నారాయణ



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, నవంబర్ 13: మంత్రి నారాయణ ఈరోజు (గురువారం) ఉదయం విశాఖ చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై జరిగే సదస్సుకు మంత్రి హాజరుకానున్నారు. సీఎం చంద్రబాబుతో నాయుడితో కలిసి సమావేశానికి హాజరవుతారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సులో నారాయణ ప్రసంగించనున్నారు. రేపు , ఎల్లుండి విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి పాల్గొననున్నారు. భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఆర్డీయేలో పెట్టుబడులు పెట్టే సంస్థలతో ఒప్పందాలు చేసుకోనున్నారు. సస్టెయినబుల్ సిటీస్‌కు సంబంధించి భాగస్వామ్యం సదస్సులో మంత్రి నారాయణ ప్రసంగించనున్నారు. మరోవైపు సీఐఐ సదస్సు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపనున్నారు. ఈరోజు ఉదయం నోవోటెల్ హోటల్‌లో ఇండియా -యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకానున్నారు. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ ఇండియా - యూరోప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరుగనుంది. రౌండ్ టేబుల్ సమావేశంలో గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చలు జరుగనున్నాయి. అలాగే మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, యాక్షన్ టెసా గ్రూప్ చైర్మన్ ఎన్ కె అగర్వాల్‌తో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండీ శంకర్ సుబ్రహ్మణియన్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్‌తో సీఎం సమావేశాలు జరుగనున్నాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు.

# ఏనుగులు సంచరించే ప్రదేశాలలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో ఈరోజు (గురువారం) ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# కాశీబుగ్గలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం



## సోమవారం నుంచి దర్శనాలకు అవకాశం
## త్రిసభ్య కమిటీ సూచన మేరకు ఏర్పాట్లు

**నమస్తే హైదరాబాద్ :** పలాస, నవంబరు 13(: కాశీబుగ్గ శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని (చిన్న తిరుపతి) తెరిచి.. భక్తులకు దర్శనం కల్పించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సోమవారం నుంచి ఆలయాన్ని తెరిచేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 1న ఏకాదశి నాడు ఈ ఆలయంలో తొక్కిసలాట కారణంగా 9 మంది భక్తులు మృతి చెందారు. మరో 17 మంది గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా దేవదాయశాఖ కమిషనర్ ప్రసాదరావు, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, శ్రీకాకుళం ఏఎస్పీ కేవీ రమణతో కూడిన త్రిసభ్య కమిటీని వేసింది. తొక్కిసలాట అనంతరం ఆ ప్రాంతాన్ని కమిటీ సభ్యులు పరిశీలించారు. 'ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చాలి. ఆలయంలోకి వెళ్లేందుకు పటిష్టమైన ఐరన్/స్టీల్ రైలింగ్ ఏర్పాటు చేయాలి. ఆలయంలో ప్రైవేటు భద్రత కల్పించాలి' అని కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులకు సూచించారు. వాటిని పూర్తిచేసి ఆలయాన్ని తెరిపించుకోవచ్చని చెప్పారు. ముమ్మరంగా పనులుత్రిసభ్య కమిటీ సూచనల మేరకు శ్రీవేంకటేశ్వరాలయంలో యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు. భక్తులు మృతికి కారణమైన అవుట్‌గేట్ రైలింగ్ మొత్తం బయటకు తీసి కొత్తవి అమర్చుతున్నారు. ఆలయంలో వెనుక నుంచి ఓ మార్గం, పక్క నుంచి మరో మార్గం ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల రద్దీ ఎక్కువైతే మొత్తం మూడు మార్గాలు తెరిచి బయటకు పంపించడానికి అవకాశం ఉంటుంది. ఆలయం మొత్తం 12.22 ఎకరాలు. అందులో రెండు ఎకరాల్లో ప్రధానంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. దానికి ఇరువైపులా శ్రీదేవి, భూదేవి విగ్రహాలు ఉన్నాయి. ఆలయం మొత్తం రామాయణ, మహాభారత ఘట్టాలు, వివిధ దేవతామూర్తుల విగ్రహాలు ఉన్నాయి. వీటన్నింటిని చూసిన తరువాత వెంకటేశ్వరస్వామిని దర్శించిన అనంతరం వచ్చిన మార్గం నుంచి కాకుండా కొత్తగా ఏర్పాటు చేసిన రెండు మార్గాల ద్వారా బయటకు వెళ్లడానికి నిర్మాణాలు జరుగుతున్నాయి. స్వామి ఆలయం దక్షిణ భాగాన రెండు భారీ అన్నదాన సత్రాలు నిర్మించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా బయటకు వచ్చిన మార్గం గుండా సత్రాల్లోకి ప్రవేశించి అన్నదానంలో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. ఆలయం చుట్టూ ఎనిమిది సీసీ కెమెరాలను అమర్చి.. కమాండ్ కంట్రోల్‌ను ఆలయం లోపల భాగంలో ఏర్పాటు చేశారు. ఆలయం మొత్తం ఇప్పటికే నీటితో శుద్ధి చేసి తీర్చిదిద్దారు. కొత్తగా పరమశివుడు, సూర్యభగవానుడి 30అడుగు విగ్రహాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కమిటీ సూచన చేసి నిర్వాహకులకు ఆలయం అప్పగించినా.. ఇంకా పోలీసుల నిఘా కొనసాగుతోంది. భక్తుల దర్శనం కోసం ఆలయం తెరిచిన వరకే నిఘా ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. ఆలయ నిర్వాహకుడు హరిముకుందపండా మాట్లాడుతూ 'భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. భక్తులు నేరుగా స్వామి దర్శనానికి వెళ్లి.. వెనుక మార్గం గుండా బయటకు రావడానికి ఏర్పాట్లు చేశాం. ఏకాదశి నాడు జరిగిన సంఘటన బాధాకరం. భక్తులు సంయమనం పాటిస్తే ఇటువంటి ఇబ్బందులు ఉండవు. అందరికీ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీసులు ఉండాలని కోరుకుంటున్నా'నని తెలిపారు.

# వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి:

హైదరాబాద్, నవంబర్ 13: మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని సీబీఐ కోర్టుకు వైఎస్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు ఆయన విన్నవించారు. అలా కాకుంటే అసలు దోషులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. అలాగే ఈ కేసులో లోతైన దర్యాప్తు జరిపితే ఇప్పటి వరకు వెలుగు చూడని పలు సంచలన విషయాలు బయటకు వస్తాయని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో సప్లిమెంటరి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని కోర్టును సునీత తరఫు న్యాయవాది లూథ్రా కోరారు. ?వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తు జరపాలంటూ ఆయన కుమార్తె వైఎస్ సునీత గతంలో సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా.. తన వాదనలు వినిపించారు. తదుపరి విచారణను రేపటికి అంటే.. శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది. రేపు నిందితుల తరఫున వాదనలు కొనసాగనున్నాయి. 2019, మార్చి 14వ తేదీ అర్ధరాత్రి ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల్లోని స్వగృహంలో వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. తొలుత ఆయన గుండె పోటుతో మరణించారంటూ మీడియాలో వార్త కథనాలు ప్రసారమయ్యాయి. కానీ వైఎస్ వివేకానందరెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించాలని ఆయన కుమార్తె వైఎస్ సునీత నిర్ణయించారు. దీంతో వైఎస్ వివేకా దారుణ హత్యకు గురైనట్లు పోస్ట్‌మార్టం నివేదికలో స్పష్టమైంది. ఈ



కేసును సీబీఐకి అప్పగించాలంటూ ఆమె కోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు సీబీఐ చేతిలోకి వెళ్లింది. అనంతరం ఈ కేసు విచారణలలో పలు కీలక మలుపులు చోటు చేసుకున్నాయి. ఆ క్రమంలో ఈ కేసులో పలువురు అరెస్టయ్యారు. అనంతరం ఈ కేసు దర్యాప్తు నెమ్మదించింది. అలాంటి వేళ.. తన తండ్రి వైఎస్ వివేకా హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ వైఎస్ సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న యువనేత శివరామ్



**నమస్తే హైదరాబాద్ :** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ %ు% సరోజ ల కుమార్తె డాక్టర్ భార్గవి, డాక్టర్ రాజేష్ ల నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు బంధువులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 32 కార్లతో భారీ ఉగ్రదాడికి కుట్ర.




**నమస్తే హైదరాబాద్ :**దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్ర కోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను(%ఝుతీ దీశీఎం%) కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా అనే కారు హర్యానాలోని ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ నెంబర్ గల కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది.మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# హద్దుమీరిన అవినీతి!

**శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినుల నుంచి రూ.10 వేలు చొప్పున డిమాండ్**

- **నగదు ఇస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని బెదిరింపులు**
- **ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు**
- **జూనియర్ అసిస్టెంట్‌ను పిలిచి మాట్లాడిన ఉన్నతాధికారి**
- **కార్యాలయ ఏవో నగదు వసూలు చేయమన్నారని వివరణ**

**నమస్తే హైదరాబాద్ :** మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిని అవినీతి జాఢ్యం పట్టిపీడిస్తోంది. మచిలీపట్నం నోబుల్ కళాశాలలో వివిధ వృత్తివిద్యాకోర్సులు చదువుతున్న 20 మంది విద్యార్థినులు ఆస్పత్రిలో పరిపాలనాపరమైన శిక్షణ పొందుతున్నారు. వీరికి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంది. అయితే సర్టిఫికెట్‌లు ఇవ్వాలంటే ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున నగదు ఇవ్వాలని ఆస్పత్రి కార్యాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. అంత నగదు ఇవ్వలేమని విద్యార్థినులు గత కొన్ని రోజులుగా కార్యాలయ సిబ్బందిని ప్రాధేయపడుతున్నారు. తాము అడిగినంత నగదు ఇస్తేనే సర్టిఫికెట్‌లు ఇస్తామని కార్యాలయ ఉద్యోగులు స్పష్టం చేశారు. దీంతో విధిలేక విద్యార్థినులు నేరుగా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆశాలతను గురువారం కలిసి ఈ విషయంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమ ఆవేదనను ఆమెకు వివరించారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ వెంటనే సంబంధిత విభాగం పరిపాలనా వ్యవహారాలు చూసే జూనియర్ అసిస్టెంట్ పవన్‌ను చాంబరుకు పిలిచి వివరాలు అడిగితెలుసుకున్నారు. కార్యాలయ ఏవో రమణమూర్తి విద్యార్థినుల నుంచి నగదు తీసుకోమని ఒత్తిడి చేస్తేనే తాను అడిగానని జూనియర్ అసిస్టెంట్ చెప్పాడు. ఆ తర్వాత సూపరింటెండెంట్ చాంబర్ నుంచి బయటకు వచ్చిన పవన్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వివిధ రకాల టానిక్‌లను తాగేశాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది అతన్ని ఆస్పత్రిలోని వార్డులోకి తరలించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు. శిక్షణ పొందుతున్న విద్యార్థినుల నుంచి కూడా ఆస్పత్రి కార్యాలయ ఉద్యోగులు లంచం అడిగిన అంశం వెలుగులోకి రావడం, ఈ వ్యవహారం నుంచి తప్పించుకునేందుకు జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం చేయడం ఆస్పత్రివర్గాల్లో చర్చనీయాంశంమైంది.ఉద్యోగుల తీరుపై అనేక ఫిర్యాదులుప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు అనారోగ్యం పాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందిన తర్వాత మెడికల్ రీయింబర్స్‌మెంట్ కోసం దరఖాస్తులు చేసుకుంటే ఆస్పత్రి కార్యాలయ ఉద్యోగులు ప్రతి ఫైలుకు ఇంతరేటు నిర్ణయించి మరీ నగదు వసూలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పలువురు పదవీ విరమణ పొంది మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు పెట్టుకున్నవారు ఎంతకీ తమ బిల్లులను చేయకపోవడంతో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, కలెక్టర్ బాలాజీ, వైద్యశాఖ రాజమండ్రి ఆర్‌జేడీ, వైద్యశాఖ డైరెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదులు చేశారు. ఒక రిటైర్ట్ మహిళా టీచర్ అనారోగ్యం పాలై ఆస్పత్రిలో చికిత్స పొంది, అన్ని ఆధారాలు ఇచ్చి రెండు సార్లుగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల కోసం దరఖాస్తు చేసుకున్నారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బిల్లులు చేసేందుకు ఆస్పత్రి కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ ఒకరు రూ.3వేలు తీసుకున్నారని తెలిపారు. ఆస్పత్రి కార్యాలయ సూపరింటెండెంట్‌కు మరో రూ.3వేలు ఇవ్వలేదనే కారణంతోనే సంబంధిత ఫైలును పక్కనపెట్టేశారని అక్కడి సిబ్బంది చెబుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు నెలలుగా ఈ బిల్లులు చేయలేదని, సంబంధిత రిటైర్డ్ టీచర్ కూడా ఈ నెల 4వ తేదీన మరణించారని, ఆమె ప్రాణాలు ఎవరు తిరిగి తెచ్చిస్తారని ప్రశ్నించారు. ఆస్పత్రిలో మెడికల్ రీయిబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపుల సమయంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేయాలని ఈ ఫిర్యాదులో పలువురు ఉద్యోగులు కోరారు.

# ఫలితాల వేళ మహాగర్‌బంధన్ నేతలతో తేజస్వీ భేటీ



**నమస్తే హైదరాబాద్ :**బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వేళ మహాగర్?బంధన్? నేతలతో సమావేశమయ్యారు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్?. గురువారం పట్నాలోని తేజస్వీ నివాసంలో జరిగిన సమావేశానికి వికాస్?శీల్ ఇన్సాన్? పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సాహ్నీ, సీపీఐ(ఎమ్?ఎల్?) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య సహా పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. అంతకుముందు పార్టీ అభ్యర్థులు, జిల్లా స్థాయి నేతలతో ఆన్?లైన్? వేదికగా సమావేశమయ్యారు. ఇందులో ఓట్ల లెక్కింపు మార్గదర్శకాలతో పాటు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అంతకుముందు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మరోసారి తోసిపుచ్చారు. కౌంటింగ్ సమయంలో ఏమైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిగితే వాటిని ఎదుర్కొనేందుకు తమ పార్టీ కార్యకర్తలు, సామాన్యులూ సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజస్వామ్యాన్ని కాపాడేందుకు బిహారీలు నిబద్ధతతో ఉన్నారంటూ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. గతంలో మాదిరిగా కౌంటింగ్ నిలిపివేస్తే పరిణామాలు తీవ్రంగా (నేపాల్ మాదిరిగా) ఉంటాయని ఆర్జేడీ మరో కీలక నేత సునీల్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాగా, హెూరాహెూరీగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడనున్నాయి. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని ఈసీ తెలిపింది. ఇందుకోసం 38 జిల్లాల్లో 46 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. కౌంటింగ్ కేంద్రాల వద్ర రెండంచెల భద్రతతో పాటు పరిసరాల్లో సీసీటీవీలను అమర్చింది. స్ట్రాంగ్ రూమ్‌లలోనే కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసిన ఈసీ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తాన్ని రికార్డు చేయనున్నట్లు తెలిపింది. రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయి పోలింగ్ నమోదు కావడంతో విజయం సాధించబోతున్నామంటూ ఎన్డీయే, మహాగర్‌బంధన్ కూటములు తమకు అనుకూలమైన భాష్యాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి.బిహార్‌లో మొత్తం 243 స్థానాలు ఉండగా ఈ నెల 6, 11న రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఈ సారి రికార్డు స్థాయిలో 67.13 పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత ఇదే అత్యధిక పోలింగ్ అని ఈసీ తెలిపింది. మహిళా ఓటర్లలో 71.78 శాతం, పురుషుల్లో 62.98 శాతం మంది ఓటు వేశారని వెల్లడించింది. బిహార్?లోని 38 జిల్లాల్లో ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తులు రాలేదని పేర్కొంది. 2,616మంది అభ్యర్థులతో పాటు 12 గుర్తింపు పొందిన పార్టీల నుంచి కూడా వినతులు రాలేదని వెల్లడించింది. ఫలితాల కోసం ఈసీఐ అధికారిక వెబ్?సైట్? మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. టీవీ ఛానళ్లు, ఇంటర్నెట్?, మీడియా సంస్థలు సైతం అధికారిక పోర్టల్?లోని సమాచారాన్ని తీసుకోవాలని సూచించింది.

# పెట్టుబడులకు ప్రోత్సాహకాలు, అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు: సీఎం చంద్రబాబు




**నమస్తే హైదరాబాద్ :**పెట్టుబడులతో భారత్‌లోకి ప్రవేశించేందుకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేలా ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వడంలో ఏపీని ఎవరూ అందుకోలేరన్నారు. పెట్టుబడులతో ముందుకొస్తే ఎస్కార్ట్ అధికారిని నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తామని పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. విశాఖలో జరిగిన ఇండియా - యూరోప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కల్యాణి సహా వేర్వేరు కంపెనీల ఛైర్మన్లు, సీఈవోలు, సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సివిల్ అప్లికేషన్లు, డిఫెన్స్ రంగాల కోసం ఏపీలో డ్రోన్ సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయని అందుకే స్పేస్ సిటీని నెలకొల్పుతున్నామని అన్నారు. ఒక్కసారి పెట్టుబడులతో ముందుకొస్తే ఇంకా అంతా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ని చూశారని ప్రస్తుతం మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మీరు ఒక్కసారి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయిస్తే ఇకపై అది మా వ్యాపారమని అన్నారు.

45 రోజుల్లో అనుమతులు మంజూరు: ప్రిమియర్ ఎనర్జీస్ అనే పరిశ్రమకు ఒకే కాల్, ఒకే డీల్‌తో 45 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరయ్యాయని ప్రస్తుతం వాళ్లు మాన్యుఫాక్చరింగ్ ప్రారంభించారని సీఎం తెలిపారు. ఆ పరిశ్రమ రూ.6 వేల కోట్ల పెట్టుబడి పెట్టి 3500 మందికి ఉద్యోగాలు ఇవ్వనుందని అలానే రిలయన్స్ కూడా తమ బ్రేవరీస్ ఏర్పాటు కోసం సెప్టెంబర్‌లో దరఖాస్తు చేసుకోగా. వెంటనే అనుమతులు ఇచ్చామని వివరించారు. ఫిబ్రవరిలో వాళ్లు ఉత్పత్తిని ప్రారంభించనున్నారని అన్నారు. గూగుల్‌కు కూడా రోజుల వ్యవధిలోనే అనుమతులు ఇచ్చామని రేపో, ఎల్లుండో వాళ్లు భూమిపూజ చేయనున్నారని వెల్లడించారు. ప్రోత్సహాకాలు విషయంలో అందరికన్నా మేమే ఉత్తమమని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మమ్మల్ని ఎవరూ అందుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. మీరు దరఖాస్తు చేస్తే అనుమతులన్నీ ఇవ్వడమే కాదు మీకు సహాయం చేసేందుకు ఎస్కార్ట్ అధికారిని కూడా నియమిస్తామని సీఎం అన్నారు.

త్వరలోనే ఏపీ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుందని సీఎం వెల్లడించారు. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తామని తెలిపారు. ఏపీలో చాలా అవకాశాలున్నాయని వాటిని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యూరోప్, ఇండియా రెండూ ప్రజాస్వామ్య దేశాలని ఇది మనందరికీ అతిపెద్ద ప్రయోజనమని అన్నారు. మీరు ఇక్కడ 2, మూడు 3 ఉంటారని మీరు భారత్‌లో ఓ పెట్టుబడి పెట్టండి మీకు నచ్చితే అందరూ వస్తారని అన్నారు. నేను మార్కెటింగ్ చేయట్లేదని విజ్ఞప్తి చేస్తున్నానని సీఎం స్పష్టం చేశారు. భారత్‌లో చాలా అవకాశాలు ఉన్నాయి కాని అన్ని అవకాశాలు ఏపీ నుంచి ప్రారంభించండని సూచించారు. పెట్టుబడులతో భారత్‌లోకి ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వేలా పనిచేస్తుందని ఎన్నోఏళ్లుగా గమనిస్తున్నా ఇప్పుడున్నది స్ఫూర్తిదాయక సమయమని అన్నారు. సవాళ్లు ఉన్నాయి, అవకాశాలు ఉన్నాయి కాని ప్రతి సవాలును అవకాశంగా మార్చుకుంటే మనల్ని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు తెలిపారు.ప్రతినిధుల బృందంతో సీఎం భేటీ: భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయభారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధుల బృందంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ పూర్తి సహకారం అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పనిచేయాలని తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో-తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తైవాన్ ప్రతినిధుల బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేసేందుకు సిద్ధమని సీఎంకు తెలిపింది.

పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ కుప్పంలో యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లు ఇమేజీ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్‌కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీ కండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ- జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటిరీయల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు - ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు.

ఇటలీ రాయబారితో సీఎం సమావేశం: భారత్‌లోని ఇటలీ రాయబారి అంటోనియో ఎన్రికో బార్టోలీతో సీఎం సమావేశమయ్యారు. ఏపీలో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని కోరారు. ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై సీఎం -ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఏపీలో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను సీఎం ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాల బలోపేతానికి ఏపీలో ఇండస్ట్రీయల్ క్లస్టర్ ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు.సీఎంతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు చర్చించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నిస్తున్నట్లు సీఎం తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్లకు రెడ్ కార్పెట్! కొత్త అవకాశాల దిశగా సీబీఎన్ భరోసా



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడిదారుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. విశాఖపట్నంలో జరిగిన ఇండియా-యూరప్ బిజినెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ప్రభుత్వం సహకరించబోతుందని స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలపరచే విధంగా ప్రతి చర్య తీసుకుంటామని తెలిపారు.సీబీఎన్ మాట్లాడుతూ, “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” విధానంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని చెప్పారు. పరిశ్రమల అనుమతుల ప్రక్రియను పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించబోతున్నామని, అనవసర జాప్యం లేకుండా త్వరితగతిన అనుమతులు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను, విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌ను త్వరలో ప్రారంభించబోతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ రెండు ప్రాజెక్టులు రాష్ట్రానికి సాంకేతిక రంగంలో కొత్త దశను తీసుకురాబోతున్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.“ఇన్వెస్టర్లకు భరోసా, పారదర్శకత, మరియు వేగం ౦ ఇవే మన ప్రభుత్వ ప్రధాన సూత్రాలు” అని సీబీఎన్ స్పష్టం చేశారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు రాష్ట్రం సదా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ మళ్లీ దేశానికి మోడల్ రాష్ట్రంగా నిలుస్తుందని నాయుడు ధైర్యంగా చెప్పారు.

# రూ.వేల కోట్ల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు



**నమస్తే హైదరాబాద్ :** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి నారా లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.

మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.రూ.207.5 కోట్ల పెట్టుబడి, 2,500 ఉద్యోగాలు : విశాఖ యూనిట్‌పై 2 దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

వివిధ కంపెనీలతో ఎంవోయూలు : విశాఖ భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఎంవోయూలు చేసుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగా నేడు సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్రప్రభుత్వం మొత్తంగా 35 ఒప్పందాలు చేసుకుంటుంది. 3 లక్షల 65 వేల 304 కోట్లు విలువ చేసే పెట్టుబడులు ద్వారా లక్షా 26వేల 471మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 5 రంగాలకు సంబంధించి 35 ఒప్పందాలు ఉండనున్నాయి. సీఆర్?డీఏ 8, ఇంధన రంగం 7, ఫుడ్ ప్రాసెస్సింగ్ 4, ఐఅండ్ఐ–%ఞ్రావీదీ% 3, పరిశ్రమల శాఖలో 13 చొప్పున ఒప్పందాలు చేసుకోనున్నారు.రేపు రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి : మరోవైపు రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానున్నట్లు మంత్రి లోకేశ్ ఎక్స్?లో పోస్ట్ చేశారు. బోర్డు గదుల్లో వినిపిస్తున్న చర్చల మేరకు ప్రపంచ స్థాయి ఫండ్, ఆంధ్రప్రదేశ్‌పై భారీ పెట్టుబడి పెట్టబోతోందని వెల్లడించారు. ఆ సంస్థ ఏమిటో రేపు(శుక్రవారం) ఉదయం 9 గంటలకు వెల్లడిస్తానని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

అలాగే రేపు(శుక్రవారం) ప్రారంభమయ్యే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రేపు ఉదయం విమానంలో విశాఖకు చేరుకుంటారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సీఎం చంద్రబాబుతో కలిసి అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొంటారు.

సదస్సుకి ప్రధాన వేదిక, సమీప సమావేశ మందిరాలు సిద్ధమైయ్యాయి. నగరం మొత్తం పచ్చదనం పరచుకుంది. 11 భారీ పార్కింగ్ స్థలాలు, వందలాది సీసీ కెమెరాలు సదస్సు కోసం ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలు, అదనపు సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. సుమారు 45 దేశాల ప్రతినిధులు, 3000 మంది సదస్సులో పాల్గొంటున్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కోసం ప్రత్యేక క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేశారు. సదస్సులో పాల్గొనే అతిధులు కోసం 1000 వాహనాలు సిద్ధం చేశారు.

# ఘనంగా ముగిసిన స్పోర్ట్స్ -ఏ-థాన్



**నమస్తే హైదరాబాద్ :** మొగల్రాజపురం, నవంబరు 13 సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా మొగల్రాజపురం వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న క్రీడా వేడుక స్పోర్ట్స్ – ఎ –థాన్ గురువారంతో ముగిసింది. బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్ పోటీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగాయి. బాలుర బాస్కెట్ బాల్ విభాగంలో సెమీఫైనల్స్‌లో వీపీ సిద్ధార్థ జట్టు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ జట్టుపై 31–13తో గెలుపొంది ఫైనల్‌కు చేరుకుంది. మరో మ్యాచ్‌లో నలందా విద్యానికేతన్‌పై 31–27 స్కోరుతో వివా స్కూల్ గుంటూరు గెలుపొంది ఫైనల్స్‌కు చేరింది. ఫైనల్స్‌లో వీపీ సిద్ధార్థ పబ్కిల్‌స్కూల్ 44–40 స్కోరుతో వివా స్కూల్‌పై గెలిచి చాంపియన్‌గా నిలిచింది. బాలికల బాస్కెట్‌బాల్ విభాగంలో వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ 23 గోల్స్‌తో జిఐజి ఇంటర్నేషనల్ స్కూల్‌పై 23 గోల్స్‌తో గెలుపొంది సెమీ ఫైన ల్స్‌కు చేరుకుంది. గన్నవరం సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ నలందా విద్యానికేతన్‌పై 22గోల్స్‌తో గెలుపొంది సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఫైనల్‌లో సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ 31 గోల్స్‌తో చాంపియన్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల అకడమిక్ సలహాదారులు ఎల్‌కే మోహన్‌రావు గెలుపొందిన జట్టుకు రూ.10 వేలు, రన్నర్‌అప్‌గా నిలిచిన జట్టుకు రూ.6వేలు నగదు బహుమతిగా ఇచ్చారు. బాస్కెట్ బాల్‌లో ఓవరాల్ చాంపియన్ వీపీ సిద్ధార్థ జట్టుకు రూ.20వేలు, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన వీపీఎస్ బాలికల జట్టుకు రూ.20వేలు నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘోరప్రమాదం.. హైవేపై 6 వాహనాలను ఢీకొట్టిన ట్రక్కు.




**నమస్తే హైదరాబాద్ :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. గురువారం (నవంబర్ 13) పూణేలోని నవ్లే బ్రిడ్జిపై ఒక భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెండు కంటైనర్ ట్రక్కులు ఢీకున్నాయి. వాటిలో ఒకటి మంటల్లో చిక్కుకుంది. రెండు ట్రక్కుల మధ్య ఒక కారు ఇరుక్కుపోయి పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది సజీవ దహనం అయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పి సహాయక చర్యలు చేపట్టారు. కాలిపోతున్న వాహనాల్లో మరింత మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. యాక్సిడెంట్ తరువాత హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్

పూణే నగర శివార్లలోని ముంబై–బెంగళూరు హైవేపై ఈ సంఘటన జరిగింది. రెండు పెద్ద కంటైనర్ ట్రక్కుల మధ్య ఒక కారు నుజ్జునుజ్జు కావడంతో ఎనిమిది మంది మరణించారు. నవ్లే బ్రిడ్జిపై సాయంత్రం జరిగిన ప్రమాదంలో అనేక మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసు అధికారి తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. రెండు భారీ ట్రక్కులు ఢీకొనడం, ట్రక్కులు పేలి మంటలు చెలరేగడం, ఒక కారును ధ్వంసం చేయడం స్పష్టంగా కనిపించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని పోలీసులు వెల్లడించారు.

ప్రమాదం ఎలా జరిగిందో మేము దర్యాప్తు చేస్తున్నామని పోలీసు అధికారి తెలిపారు. ప్రస్తుతం, గాయపడిన వారికి తక్షణ ఆసుపత్రి చికిత్స అందేలా చూడడమే మా ప్రాధాన్యత అని ఒక పోలీసు అధికారి తెలిపారు. అగ్నిమాపక శాఖ సంఘటనా స్థలానికి నీటి ట్యాంకర్లను పంపిందని, మంటలను ఆర్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఘోర ప్రమాదం రద్దీగా ఉండే హైవేపై జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# విజయవాడ-విశాఖ మధ్య క్వాడ్రా లైన్!

**ప్రస్తుతం ఉన్న డబుల్ లైన్ ద్వారానే రాకపోకలు**

**- రెండు ప్రాంతాల నడుమ 120 రైళ్లు .. అత్యంత రద్దీగా సెక్షన్**

**- పాత ట్రాక్‌ల కారణంగా వేగ నియంత్రణ పాటించాల్సిన పరిస్థితి**

**- వందేభారత వెళ్లాలంటే మిగిలిన రైళ్లను రద్దు చేయాల్సి దుస్థితి**

**- క్వాడ్రాలైన్ కోసం రైల్వేబోర్డుకు డీపీఆర్ పంపిన అధికారులువిజయవాడ -**

**నమస్తే హైదరాబాద్ :** విశాఖ మధ్యన ప్రస్తుతం డబుల్ లైన్ ఉంది. దీనికి అదనంగా మరో డబుల్ లైన్‌ను అభివృద్ధి చెయ్యాలని విజయవాడ డివిజనల్ రైల్వే అధికారులు దక్షిణ మధ్య రైల్వేకు గతంలో ప్రతిపాదించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను కూడా తయారు చేసి దక్షిణ మధ్య రైల్వేకు సమర్పించారు. దక్షిణ మధ్య రైల్వే ఈ డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు పంపడంతో సర్వేకు ఆదేశించింది. సర్వే ప్రకారం ఫిజిబిలిటీ నివేదికతో పాటు ఈ ప్రాజెక్టుకు ఎంతమేర భూసేకరణ అవసరం అవుతుంది? ఎంత వ్యయం అవుతుందన్న దానిపై మరింత స్పష్టత వస్తుంది. ప్రస్తుతం రైల్వేబోర్డు ఆదేశాల మేరకు విజయవాడ – విశాఖపట్నం మధ్యన క్వాడ్రా లైన్‌కు ముమ్మరంగా సర్వే జరుగుతోంది. అదనంగా మరో రెండు లైన్ల నిర్మాణానికి ఎంత భూములు అవసరమవుతాయి ? ప్రస్తుత డబుల్ లైన్ వెంబడి ఉన్న ప్రాంతాలలో అధ్యయనం చేయటం జరుగుతోంది. కొత్త సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నాటికి సర్వేను పూర్తి చేసి రైల్వేబోర్డుకు నివేదిక సమర్పించే అవకాశం ఉంది.క్వాడ్రాలైన్ ఎందుకంటే!విజయవాడ – విశాఖ మధ్యన ప్రస్తుతం రోజుకు 120పైగా రైళ్లు నడుస్తున్నాయి. పాసింగ్ త్రూ రైళ్లు అయితే ఇంకా చాలా ఉన్నాయి. విజయవాడ – విశాఖ మధ్యన రద్దీ విపరీతంగా ఉంది. ఇలా రిజర్వేషన్ తెరవగానే.. అలా సీట్లు బుక్ అయిపోతున్నాయి. చాంతాడంత వెయిటింగ్ లిస్టులు ఉంటున్నాయి. సీట్ల లభ్యత అనేది కష్టంగా ఉంటోంది. పాత ట్రాకుల కారణంగా రైళ్లు కూడా వేగంగా వెళ్లలేకపోతున్నాయి. వేగపరిమితిని నియంత్రించాల్సి వస్తోంది. కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలన్నా ఇబ్బందిగా ఉంటోంది. వందే భారత రైలు వేగంగా ప్రయాణించే విషయంలో ఈ మార్గంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రెండు ప్రాంతాల మధ్యన ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవటానికి వీలుగా అదనంగా మరో రెండు లైన్లను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు ప్రతిపాదించారు. క్వాడ్రాలైన్ కారణంగా ప్రస్తుతం నడుస్తున్న రైళ్ల సంఖ్యను రెట్టింపు చేయవచ్చు. ప్రస్తుతం 120 నుంచి 240 వరకు రైళ్లను నడపటానికి అవకాశం ఉంటుంది. అదనంగా వేసే రెండు లైన్ల కారణంగా రైళ్లను మరింత వేగంగా నడపటానికి దోహదపడుతుంది. కొత్త ట్రాక్స్, ఆటోమేటిక్ సిగ్నలింగ్ కారణంగా రైళ్లను గంటకు 160 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తించటానికి అవకాశం ఉంటుంది.విజయవాడ – విశాఖపట్నం మార్గంలో ప్రస్తుతం ఒకే ఒక్క వందే భారత రైలు నడుస్తోంది. సికింద్రాబాద్ నుంచి విశాఖకు వెళ్తోంది. వందేభారత రైలును వేగంగా నడిపించటం కోసం ఈ మార్గంలో అనేక ఇతర రైళ్లను రద్దు చేయాల్సి వస్తోంది. అదనంగా మరో రెండు లైన్లను ఏర్పాటు చేయటం వల్ల మరిన్ని వందే భారత రైళ్లను ఈ మార్గంలో నడిపించటానికి అవకాశం ఏర్పడుతుంది. మిగిలిన రైళ్లను రద్దు చేసే అవసరం కూడా ఉండదు.బడ్జెట్ కేటాయింపుల తర్వాతే..ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో ఈ ప్రాజెక్టు సర్వే పూర్తికానుంది. రైల్వే బోర్డుకు నివేదించాక.. కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి ఉంటుంది. ఈ మధ్యలో అనేక దశలు ఉంటాయి. 2026వ సంవత్సరం మార్చిలో కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయగలిగితే ఈ ప్రాజెక్టును త్వరగా కార్యరూపంలోకి తీసుకురావటానికి అవకాశం ఉంటుంది. టెండర్లు పిలిచి పనులు ప్రారంభించటానికి ఎంత లేదన్నా.. వచ్చే ఏడాది డిసెంబరు వరకు సమయం పట్టే అవకాశం ఉంది.

# కట్నం వేధింపులతోనే ఆత్మహత్య



**నమస్తే హైదరాబాద్ :** చోడవరం, నవంబరు 13 స్థానిక కనకమహాలక్ష్మినగర్‌లో వివాహిత తన ఆరు నెలల పసిబిడ్డను చంపి, ఆపై ఆమె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి భర్తపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన భర్త పెడుతున్న కట్నం వేధింపుల కారణంగానే ఆమె బలవన్మరణానికి పాల్పడినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

బుచ్చెయ్యపేట మండలం కేపీ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పి.ఉమామహేశ్వరరావుచోడవరంలోని కనకమహాలక్ష్మిగర్‌లో భార్య వీణ(29) ఆరు నెలల కుమారుడు వియాన్‌తో నివాసం వుంటున్నాడు. బుధవారం సాయంత్రం ఆమె వియాన్‌ను చంపి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై అనకాపల్లి డీఎస్పీ శ్రావణి గురువారం ఉదయం ఇక్కడకు వచ్చి దర్యాప్తు చేపట్టారు. వీణ ఆత్మహత్య చేసుకున్న ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీం సభ్యులు వచ్చి వీణ ఆత్మహత్యకు ఉపయోగించిన తాడును, ఇతర ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త ఉమామహేశ్వరరావును డీఎస్పీ విచారించారు. వీణ తల్లిదండ్రులు, సోదరుడితో ఆమె మాట్లాడారు. వరకట్న వేధింపుల కారణంగానే వీణ ఆత్మహత్య చేసుకుందని వారు ఆరోపించారు. తమది పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుమడ గ్రామమని, ఇదే మండలానికి చెందిన ఉమామహేశ్వరరావు, వీణను ప్రేమించి 2024లో పెళ్లి చేసుకుడన్నారు. పెళ్లికి ముందు మూడు ఎకరాల పొలం అమ్మి ఉమామహేశ్వరరావుకు రూ.21 లక్షల కట్నంగా ఇచ్చినట్టు పేర్కొన్నారు. కొంతకాలంపాటు భార్యతో సఖ్యతగానే వున్న అతను.. తరువాత మరింత కట్నం తేవాలంటూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని వారు ఆరోపించారు. భర్త వేధింపులపై పలుమార్లు తమకు ఫోన్ చేసి కన్నీంటిపర్యంతం అయ్యిందన్నారు. బుధవారం ఉదయం ఉమామహేశ్వరరావు స్కూలుకు వెళ్లే ముందు వీణతో గొడవ పెట్టుకుని, సూటిపోటి మాటలతో వేధించాడని, దీంతో తీవ్రమనస్తాపం చెందిన ఆమె తొలుత చిన్నారిని చంపేసి, అనంతరం తారు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుడిపై నమోదు: డీఎస్పీ

అదనపు కట్నం కోసం వేధించడం వల్లే వీణ ఆత్మహత్యకు పాల్పడిందని, ఈ ఘటనపై ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరరావుపై కేసు నమోదు చేశామని అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి తెలిపారు. ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆమె వెంట సీఐ బి.అప్పలరాజు, ఎస్ఐ నాగకార్తీక్ వున్నారు.

# టీడీపీలో పదవుల పండగ

**నమస్తే హైదరాబాద్ :** ఆమదాలవలస, నవంబరు 13: రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఏర్పడిన టీడీపీకి పార్టీ కార్యకర్తలే పునాది అని, దీనిని బలోపేతం చేయాలని రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్, పార్టీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో నియోజకవర్గం లోని అన్ని మండల క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కమిటీల సభ్యులతో పార్టీ పరిశీలకుడు బుద్దా నాగ జగదీశ్వరరావు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్, నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని చంద్రశేఖర్, చాపర సుధాకర్ తదిత రులు పాల్గొన్నారు.

శ్రమించిన వారికి సముచిత స్థానం: ఎమ్మెల్యే శంకర్

అరసవల్లి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం శ్రమించిన వారికి సముచిత స్థానం లభిస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరం లోని 80 అడుగుల రోడ్డులో గల పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం టీడీపీ పట్టణ, రెండు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, యూనిట్, క్లస్టర్, గ్రామ, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. నగర పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన పాండ్రంకి శంకర్‌ను ప్రత్యేకంగా అభినం దించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు చింతల రామకృష్ణ, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి కోరాడ హరగోపాల్, నేతలు పీఎంజే బాబు, మాదారపు వెంకటేష్, గొండు జగపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పార్టీకి చేసిన సేవలతోనే గుర్తింపు: విప్ అశోక్

కవిటి, నవంబరు 13: టీడీపీకి చేసిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. రామయ్య పుట్టుగలో గురువారం పార్టీ మండల, బూత్, క్లస్టర్, యూనిట్ అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికే పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ బాసుదేవ్ ప్రదాన్, మండల మహిళా అధ్యక్షురాలు దేవికా జెన్నా, వివిధ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, నవంబరు 13: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో కమిటీలు, అనుబంధ కమిటీల సభ్యుల ప్రమాణ స్వీకరణోత్సవం నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో టీడీపీ జెండా ఎగురువేసి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళలర్పించారు. తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడిగా రావాడ గణపతిరావు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకు కోయిలాడ వెంకటేశ్వరరావు, నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



# కొలెస్ట్రాల్, గుండె సమస్య మాయం.

ఎండిన అంజూర పండ్లను రాత్రంతా నానబెట్టడం వల్ల అవి మృదువుగా మారతాయి. వాటిలోని కరిగే ఫైబర్ ప్రేగు కదలికలను సజావుగా చేసి, మలబద్ధకాన్ని నివారిస్తుంది, మంచి గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. దీనిని ఉపయోగించడానికి, 2-3 ఎండిన అంజూర పండ్లను అర గ్లాసు గోరువెచ్చని నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయం మెత్తబడిన పండ్లను తిని, ఆ నీటిని కూడా తాగడం వలన శరీరం నుండి విషాన్ని బయటకు పంపి, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించవచ్చు.

నిద్రకు ముందు పాలతో తీసుకోవడం

పడుకునే ముందు గోరువెచ్చని పాలతో అంజీర్ పండ్లు తినడం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుంది మరియు నిద్ర నాణ్యత పెరుగుతుంది. అంజీర్ పండ్లలోని ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం జీర్ణక్రియకు మద్దతు ఇచ్చి, సహజంగా మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తాయి. దీని కోసం, ఒక కప్పు పాలు వేడి చేసి దానికి 2-3 ఎండిన అంజూర పండ్లను జోడించండి. పడుకునే 30 నిమిషాల ముందు ఈ మిశ్రమాన్ని తాగితే పేగు ఆరోగ్యం నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది.



సలాడ్లలో తాజా అంజీర్ పండ్లు

తాజా అంజీర్ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను నిర్వహిస్తాయి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. తాజా అంజీర్ పండ్లను కోసి, ఆకుకూరలు, దోసకాయ, చెర్రీ టమోటాలు విత్తనాలతో కలిపి సలాడ్‌లలో వేయడం వలన పోషక విలువలు మెరుగుపడటమే కాకుండా రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆలివ్ నూనె నిమ్మరసంతో కలిపి ఈ సలాడ్‌ను తీసుకోవచ్చు.

అల్పాహారంలో ఓట్స్‌తో కలిపి

ఓట్ మీల్ లేదా ఉదయం అల్పాహారానికి అంజీర్ పండ్లను జోడించడం వల్ల మీ ఆహారం ఫైబర్‌తో సమృద్ధిగా ఉండి, సంతృప్తికరంగా ఉంటుంది. ఓట్స్ అంజీర్‌లోని కరిగే ఫైబర్ ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఓట్స్‌ను పాలు లేదా నీటిలో ఉడికించి, దానికి 1-2 తరిగిన అంజీర్ పండ్లను జోడించి, పైన గింజలు దాల్చిన చెక్క పొడి చల్లుకుంటే సరిపోతుంది.

స్మూతీ రూపంలో

అంజూర స్మూతీ పోషకాల శోషణను పెంచడానికి సులభమైన రుచికరమైన మార్గం. దీనిలోని ఫైబర్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అన్నీ జీర్ణక్రియ, హైడ్రేషన్ గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. సగం అరటిపండు, ఓట్స్, పెరుగు నీరు లేదా పాలలో రెండు ఎండిన లేదా తాజా అంజూర పండ్లను జోడించి, దాల్చిన చెక్క పొడిని కలిపి స్మూతీ చేసుకోవచ్చు.

గింజలు (నట్స్) తో కలిపి స్నాక్‌గా

అంజీర్ పండ్లను బాదం, వాల్‌నట్స్ వంటి గింజలతో కలిపి తినడం గుండె, జీర్ణక్రియ రెండింటికీ మంచి స్నాక్. ఇందులో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉంచడంలో సహాయపడుతుంది చక్కెర కోరికలను నియంత్రిస్తుంది. తరిగిన ఎండిన అంజీర్ పండ్లను ఇతర గింజలు, ఎండుద్రాక్షలతో కలిపి గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసి, మధ్యాహ్నం స్నాక్‌గా తీసుకోవచ్చు.

పెరుగుతో అంజీర్ పండ్లు

ప్రోబయోటిక్ అధికంగా ఉండే పెరుగుతో అంజీర్ పండ్లు తినడం వల్ల పేగు ఆరోగ్యం పోషకాల శోషణ మెరుగుపడుతుంది. ఈ కలయిక సహజంగా జీర్ణక్రియకు కూడా మద్దతు ఇస్తుంది. ఒక గిన్నె పెరుగులో 2-3 తరిగిన ఎండిన లేదా తాజా అంజూర పండ్లను జోడించి, అదనపు ఫైబర్ కోసం చియా లేదా అవిసె గింజలను కూడా కలుపుకోవచ్చు.

అంజీర్ నానబెట్టిన నీరు

అంజీర్ పండ్లను నీటితో కలిపి తాగడం వల్ల హైడ్రేషన్ నిర్వహణలో సహాయపడుతుంది. అంజీర్ పండ్లలోని పొటాషియం మెగ్నీషియం వంటి ఖనిజాలు రక్తపోటును నిర్వహించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడతాయి. 2 ఎండిన అంజూర పండ్లు, కొన్ని పుదీనా ఆకులు ఒక నిమ్మకాయ ముక్కను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఆ నీటిని త్రాగాలి.

తేనె గింజలతో కాల్చిన అంజీర్ పండ్లు

కాల్చిన అంజీర్ పండ్లు సహజంగా తీపిగా ఉండి, గుండె ఆరోగ్యకరమైన ట్రీట్‌ను అందిస్తాయి. అంజీర్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు గింజలలోని ఆరోగ్యకరమైన కొవ్వులు కొలెస్ట్రాల్ సమతుల్యతను కాపాడుకోవడానికి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. తాజా అంజూర పండ్లపై తేనె, బాదం లేదా పిస్తా వంటి గింజలు వేసి 180ళీ%జ% వద్ద 10 నిమిషాలు కాల్చవచ్చు.

అంజీర్ చట్నీ లేదా స్ప్రెడ్

అంజీర్ చట్నీ అనేది ఫైబర్ యాంటీఆక్సిడెంట్లతో కూడిన రుచికరమైన వంటకం. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది ఆహారానికి రుచిని జోడిస్తుంది. తరిగిన ఎండిన అంజీర్ పండ్లను నిమ్మరసం, చిటికెడు ఉప్పు అల్లంతో మెత్తగా అయ్యే వరకు ఉడికించి, ఆపై మిక్సర్‌లో వేసి చట్నీలా రుబ్బుకోవచ్చు.

# ఏంటీ.. ఈ అమ్మడు సందీప్ కిషన్ తో నటించిందా.. ?

ప్రస్తుతం సోషల్ మీడియాను ఓ అందమైన అమ్మాయి ఫోటో షేక్ చేస్తుంది. నిజానికి చాలా సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్నప్పటికీ ఈ ముద్దుగుమ్మ పేరు ఇప్పుడు నెట్టింట మారుమోగుతుంది. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ సరసన ఓ సినిమా చేసింది. కానీ అప్పట్లో అంతగా పాపులర్ కాలేకపోయింది. ఇప్పుడు మాత్రం ఈ ముద్దుగుమ్మ పేరు నెట్టింట మారుమోగుతుంది. ఆమె పేరు గిరీష్ ఓక్. తెలుగు ప్రేక్షకులకు ఈ భామ పేరు అంతగా తెలియకపోవచ్చు. కానీ బాలీవుడ్ సినీప్రియులకు ఇష్టమైన హీరోయికన్. మరాఠీ నటుడు గిరీష్ ఓక్ కుమార్తె గిరిజా ఓక్. కేవలం యాక్టింగ్ మాత్రమే కాదు.. బయోటెక్నాలజీలో డిగ్రీ పూర్తి చేసింది. 15 ఏళ్ల వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టింది.టీనేజ్ లోనే గోష్ట చోటి డోంగ్రేవధి, గుల్మోహర్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత మరాఠీలో వచ్చిన లజ్జా సీరియల్లో ప్రధాన పాత్రలో నటించింది. ఈ సీరియల్ తర్వాత ఆమెకు హిందీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. హిందీ, మరాఠీ భాషలలో అనేక చిత్రాల్లో నటించిన ఆమె.. తారే జమీన్ పర్ చిత్రంలో కీలకపాత్రలో నటించింది. ఈ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత షోర్ ఇన్ ది సిటీ వంటి హిట్ సినిమాతో నటిగా ప్రశంసలు అందుకుంది. అయితే ఇప్పుడు ఆమె పేరు నెట్టింట మారుమోగుతుంది. నటుడు గుల్షన్ దేవయ్యతో ఆమె నటించిన సినిమా థెరపీ షెరపీ ఇప్పుడు భారీ సంచలనం సృష్టించింది. దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు.నిజానికి గిరిజా కేవలం హిందీ, మరాఠీ మాత్రమే కాదు.. తెలుగులోనూ నటించింది. సందీప్ కిషన్ సరసన ఆమె నటించింది. అప్పట్లో అతడితే అదిరిపోయే లిప్ లాక్ సీన్ చేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గిరిజా లుక్స్ చూసి నెటిజన్స్ ఫిదా అయ్యారు. సినిమాలతో కాకుండా ఒక్క ఇంటర్వ్యూతోనే ఇప్పుడు గిరిజా నెట్టింట ట్రెండింగ్ అవుతున్నారు.



# ప్రతిరోజూ ఏబీసీ జ్యూస్ తాగుతున్నారా..?

మంచి ఆరోగ్యం కావాలంటే కొన్ని రకాల జ్యూస్‌లను మీ ఆహారంలో చేర్చుకోవటం మంచిది అంటున్నారు. ఇలాంటి పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చాలా రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి మిమ్మల్ని కాపాడతాయి. ఇందులో అతి ముఖ్యమైనది ఏబీసీ జ్యూస్. ఏబీసీ జ్యూస్ అంటే.. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌తో తయారు చేస్తారు. వీటిలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి.

ఏబీసీ జ్యూస్‌లో 8 నుంచి 9 గ్రాముల వరకు షుగర్, విటమిన్లు, ఖనిజాలు, 0. 5 గ్రాముల ప్రోటీన్స్ ఉంటాయి. కాగా ఈ జ్యూస్ తాగితే.. హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. కాగా ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగటం వల్ల శరీరంలోని విష వ్యర్థాలన్నీ క్లీన్ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. . కాగా వంద మిల్లీలీటర్ల ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల 45-50 కేలరీలు, 10-12 గ్రాముల కార్బోహైడ్రేట్లు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఏబీసీ జ్యూస్ తాగడం వల్ల చర్మం మెరుస్తుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం సాగే గుణాన్ని పెంచుతాయి. వృద్ధాప్యం వల్ల ముఖంపై వచ్చే దుష్ప్రభావాలను తగ్గిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మీ గట్ ఆరోగ్యాన్ని కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది. వెయిట్ లాస్ అవ్వాలనే వారికి ఈ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.ఈ జ్యూస్ తాగితే చర్మం కూడా ప్రకాశవంతంగా మెరుస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.



ఇది జీవక్రియను పెంచడానికి, ప్రేగు కదలికలను క్రమబద్ధీకరించడానికి, మలబద్ధకం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే క్యారెట్లు మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి.

# కోల్‌కతా టెస్ట్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఇదే..

సౌతాఫ్రికా జట్టు భారత పర్యటన టెస్ట్ సిరీస్‌తో ప్రారంభమవుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్ శుక్రవారం, నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఈ టెస్ట్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ బెంచ్‌కే పరిమితం కావచ్చని అంచనా వేస్తున్నారు. ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయమని భావిస్తున్నారు. సహాయక కోచ్ కూడా జురెల్, పంత్ ఇద్దరూ కలిసి ఆడగలరని కన్ఫాం చేశారు. నితీష్ కుమార్ రెడ్డికి చోటు దక్కదని బీసీసీఐ ధృవీకరించింది.

ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడిన రిషబ్ పంత్ ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. దాదాపు 3 నెలల తర్వాత తన మొదటి అంతర్జాతీయ మ్యాచ్ ఆడటానికి అతను సిద్ధంగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో కోల్‌కతాలో భారత జట్టు ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్ల కలయికతో బరిలోకి దిగవచ్చని భావిస్తున్నారు.నితీష్ కుమార్ రెడ్డి కేవలం మొదటి టెస్ట్ నుంచి మాత్రమే బయట ఉన్నాడు, అయితే దీనికి కారణం గాయం కాదు. నితీష్ ఆస్ట్రేలియా పర్యటనలో కూడా గాయపడ్డాడు. అతను కోల్‌కతాకు చేరుకుని సాధన కూడా ప్రారంభించాడు. అయితే, అతను బహుశా ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు సంపాదించలేడు కాబట్టి, బీసీసీఐ అతన్ని సౌతాఫ్రికా ఏ జట్టుతో జరిగే వన్డే సిరీస్ కోసం భారత ఏ జట్టులోకి విడుదల చేసింది. బీసీసీఐ ప్రకటనలో.. "నితీష్ రాజ్‌కోట్‌లో సౌతాఫ్రికా ఏతో జరిగే వన్డే సిరీస్ కోసం భారత ఏ జట్టులో చేరతాడు. ఏ సిరీస్ ముగిసిన తర్వాత రెండో టెస్ట్ కోసం భారత జట్టులోకి తిరిగి వస్తాడు" అని పేర్కొంది. భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్ కలయికలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ రూపంలో ముగ్గురు స్పిన్నర్లు ఆడవచ్చు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఇద్దరు పేసర్లుగా ఉంటారు. భారత జట్టు సహాయక కోచ్ ర్యాన్ టెన్ డోషెట్ కూడా మీడియాతో మాట్లాడుతూ, ధ్రువ్ జురెల్ సౌతాఫ్రికా ఏ పై 2 సెంచరీలు సాధించాడు, అతను ఈ వారం ఆడతాడని చెప్పారు. నితీష్ ప్లేయింగ్ ఎలెవన్‌లో




చోటు సంపాదించలేడని కూడా ఆయన అన్నారు.ఇప్పుడు పెద్ద ప్రశ్న ఏమిటంటే, ధ్రువ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరూ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటే వికెట్ కీపింగ్ ఎవరు చేస్తారు. పంత్ వికెట్ కీపర్ అయ్యే అవకాశాలున్నాయి. ఎందుకంటే అతను పూర్తిగా ఫిట్‌గా లేకపోతే, జట్టు యాజమాన్యం అతన్ని మైదానంలోకి దించడానికి తొందరపడదు.టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్(అంచనా) : యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..